News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :263 | ఖమ్మం | సోమవారం, అక్టోబర్ 26, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ డౌన్

- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- నిపుణుల హెచ్చరికలు
- శీతాకాలం సమీపించిన వేళ, ఢిల్లీలో మరోసారి కాలుష్యం కోరలు చాస్తోంది
- వాయు నాణ్యత తగ్గిపోయి హానికరగాలులతో దేశ రాజధాని ఉక్కిరిబిక్కిరవుతోంది.
- ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై ఇది తీవ్ర ప్రభావం

## ఓటు నమోదుకు ముందుకు రాని
# యువత!

- తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించి దాదాపు నెల రోజులు
- ఇప్పటివరకు 5,23,758 మంది మాత్రమే దరఖాస్తు
- మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 2,29,937
- వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2,93,821 మంది మాత్రమే దరఖాస్తు
- ఫారం-18 సమర్పించడానికి నవంబర్ 6 వరకే ఎన్నికల సంఘం అవకాశం
- ఈసారి ఆశించిన స్థాయిలో ఓటర్ల నమోదు కాకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా క్యాంపులు పెట్టే అంశంపై దృష్టి
- మరోవైపు రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఫారం-18 ద్వారా వచ్చిన కొత్త దరఖాస్తుల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలోనే ఉండటం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.



హైదరాబాద్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఓటు నమోదు (ఫారం-18) కోసం గ్రాడ్యుయేట్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఈ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించి దాదాపు నెల రోజులు కావొస్తున్నా శనివారం వరకు రెండు స్థానాలకు కలిపి 5,23,758 అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం సెప్టెంబర్ 28న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటివరకు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 2,29,937, వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2,93,821 మంది మాత్రమే దరఖాస్తు చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఫారం-18 సమర్పించడానికి నవంబర్ 6 వరకే ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. 2021లో జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 5,31,268 మంది, వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 5,05,565 మంది కలిపి మొత్తంగా రెండు నియోజకవర్గాల్లో 10 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఈసారి ఆశించిన స్థాయిలో ఓటర్ల నమోదు - మిగతా 3లో

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై
# ఏఐ నిఘా

- ట్రాఫిక్, వ్యర్థాల నియంత్రణే లక్ష్యంగా ఏర్పాట్లు
- హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఈ ఏఐ కెమెరాల ప్రణాళిక సిద్ధం
- మరికొన్ని రోజుల్లో దీనిని అందుబాటులోకి తీసుకురానున్నారు.
- నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేయకుండా కట్టడి చేసేందుకు ఏఐ - ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.



హైదరాబాద్

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), సర్వీసు రోడ్ల వెంట తరచూ చెత్తను పారేస్తూ ఉంటారు. దీనిని అరికట్టేందుకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఒక ప్రణాళికను రూపొందించింది. నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేయకుండా కట్టడి చేసేందుకు ఏఐ - ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా అక్రమంగా వ్యర్థాలను పారబోసే వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించి, వాటి లైసెన్స్ ప్లేట్ నంబర్లను నమోదు చేస్తుంది. అలా చెత్త వేసిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు. అంతేకాకుండా ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆ ప్రాంతాన్ని పర్యవేక్షిస్తుంది. దీనిద్వారా వ్యర్థాలను వేస్తున్న వాహనాలపై తక్షణ చర్యలు తీసుకొనే వీలుంటుంది. ప్రస్తుతం అండర్‌పాస్‌ల సమీపంలో జనసంచారం తక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో - మిగతా 3లో



## ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు

- ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపు
- విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్

## ఆర్థిక వ్యవస్థలపై దాడులే ఆధునిక యుద్ధాలు

- బ్యాంకింగ్ రంగానికి సైబర్ ముప్పు
- రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి
- భారత బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- 'నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగవని మనందరికీ తెలుసు
- ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడులు చేయడం ద్వారా కూడా ఆ దేశాన్ని బలహీనపరచవచ్చు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## రైస్ మిల్లర్ల అక్రమాలపై
# ఉక్కుపాదం

- సన్నబియ్యం సరఫరాలో అక్రమాలపై రంగంలోకి సీఐడీ
- 14 మంది మిల్లర్లు అరెస్ట్
- నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులపై సీబీసీఐడీ అధికారులు దాడులు
- బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మకం
- పౌర సరఫరాల సంస్థ అధికారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన దర్యాప్తు బృందం
- ఇప్పటికే మూడు క్రిమినల్ కేసులు నమోదు.. 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్ల అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వం ఇచ్చిన నాణ్యమైన సన్న రకం ధాన్యాన్ని పక్కదారి పట్టించి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి దొడ్డు రకం బియ్యం అప్పగిస్తున్న అక్రమార్కులపై సీఐడీ విభాగాన్ని రంగంలోకి దించింది. పౌర సరఫరాల సంస్థ అధికారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన దర్యాప్తు బృందం, ఇప్పటికే మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసి, 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. 2025--26 ఖరీఫ్ సీజన్‌లో పౌర సరఫరాల శాఖ 71.86 లక్షల మెట్రిక్ - మిగతా 3లో



## మోదీపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- చెలరేగిన రాజకీయ దుమారం
- దేశవ్యాప్తంగా నిరసనలకు బీజేపీ సిద్ధం!
- ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాల్ని ఉల్లంఘిస్తోంది
- సర్ ప్రక్రియ ద్వారా ఎన్నికల్ని ప్రభావితం చేస్తోంది
- ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయగా

## చిల్లర కోసం
# గొడవ

- మహిళా కండక్టర్‌ను బస్సులోంచి తోసేసిన ప్రయాణికురాలు
- టికెట్ విషయంలో మొదలైన వాగ్వాదం
- చిల్లర విషయంలో పెరిగిన వివాదం
- కదులుతున్న బస్సు కింద పడి గాయాలు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు



హైదరాబాద్

ప్రయాణికురాలితో చిల్లర విషయంలో జరిగిన వాగ్వాదం ఓ మహిళా ఆర్టీసీ కండక్టర్‌కు తీవ్ర గాయాలు కావడానికి దారితీసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో టికెట్ తీసుకోవడం, మిగిలిన చిల్లర ఇవ్వడం వంటి విషయాలపై మొదలైన వివాదం చివరకు ప్రమాదానికి దారితీసింది. కండక్టర్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. మిట్టగూడెంకు చెందిన ఓ ప్రయాణికురాలు మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన పల్లె వెలుగు - మిగతా 3లో

# ఓటు నమోదుకు ముందుకు రాని యువత!

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా క్యాంపులు పెట్టే అంశంపై దృష్టి సారించాయి.

తక్కువగా ఓటర్లు నమోదు అయితే గెలుపోటములపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉండడంతో గడువులోగా సాధ్యమైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించాలని పార్టీల ప్రజా ప్రతినిధులు, కో-ఆర్డినేటర్లు భావిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక మీటింగ్‌లను ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై దృష్టి కేంద్రీకరించాయి.



**వచ్చినవీ బీఎల్‌వో స్థాయిలోనే**

మరోవైపు రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఫారం-18 ద్వారా వచ్చిన కొత్త దరఖాస్తుల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలోనే ఉండటం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రస్తుతం వారు ఎస్?ఐఆర్? నోటీసులు, విచారణ దశలో ఉండడం కూడా ఒక కారణంగానే చూడవచ్చు. దీనివల్ల పూర్తి స్థాయిలో పట్టభద్రుల స్థానాల ఓటరు కార్యక్రమం (ఫారం-18)పై దృష్టి సారించడం వారికి కొంత ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 90 శాతానికి పైగా ఫారం-18 పత్రాలు ఆన్‌లైన్ ద్వారానే వచ్చినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

**మూడు దశల్లో ఓటరు వివరాల విచారణ**

కొత్త ఓటరు దరఖాస్తులను బీఎల్‌వో, ఏఈఆర్వో, ఈఆర్వో స్థాయిలో విచారణ చేసి తుది ఓటరు జాబితాలో చేర్చాల్సిన ప్రక్రియ ఉంటుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 1.91 లక్షల పత్రాల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలో ఉంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 2.29 లక్షల దరఖాస్తులు రాగా, ఇందులో 4,695 మందివి మాత్రమే ఇప్పటి వరకు తుది ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం వివిధ డివిజన్ల ఈఆర్వో(ఆర్డీవో)లు ఆమోదించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2.93 లక్షల ఓటు నమోదుకు దరఖాస్తులు రాగా, 1.96 లక్షల పత్రాలు బీఎల్‌వో స్థాయిలో విచారణ దశలోనే ఉండటం గమనార్హం. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో 21,390 మందిని మాత్రమే తుది జాబితాకు పంపించారు. మిగతావి విచారణ దశలో, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

# ఎదురుదాడులా.. లీగల్ నోటీసులా...




**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి అనుసరిస్తున్న వ్యూహాలు తీవ్ర ఆసక్తికర చర్చకు దారి తీస్తున్నాయి. ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కోసం కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా నీటిని మళ్లించారంటూ మీడియాలో వచ్చిన కథనాలు, కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ లీగల్ సెల్ వెంటనే రంగంలోకి దిగి లీగల్ నోటీసులు జారీ చేసింది. అంతకుముందు కూడా కేటీఆర్, హరీష్ రావుల పై ఎలాంటి ఆరోపణలు వచ్చినా.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వంటి అగ్రనేతలకు సైతం లీగల్ నోటీసులు పంపడమే ప్రథమ మార్గంగా ఎంచుకున్నారు. అయితే, రాజకీయ రణరంగంలో శత్రుపక్షాల బాణాలకు పదునైన రాజకీయ ఎదురుదా తో సమాధానమివ్వాల్సింది పోయి.. కోర్టుల చుట్టూ, నోటీసుల చుట్టూ తిరగడం బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణ లో పడేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎదసాధారణంగా ప్రజాస్వామ్య రాజకీయంలో ప్రజల్లోకి బలంగా వెళ్లేది వ్యూహాత్మక ఎదురుదాడి మాత్రమే. ప్రత్యర్థి ఒక ఆరోపణ చేసినప్పుడు దానికి అంతే పదునైన ఆధారాలతో, మీడియా, బహిరంగ సభల వేదికగా కౌంటర్ ఇచ్చి ఆ నరేటివ్‌ను తిప్పికొట్టడమే రాజకీయ పరిణతి. కానీ బీఆర్ఎస్ నేతలు ప్రతి చిన్న విషయానికి 'కోర్టుకు వెళ్తాం, లీగల్ నోటీసులు పంపాం అనడం వల్ల.. ప్రజల్లో ఒక రకమైన భావన ఏర్పడే ముప్పు ఉంది. నోటీసులు పంపడం వల్ల ఐపీసీ, క్రమశిక్షణా పరిధిలో చట్టపరమైన రక్షణ లభిస్తుందేమో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆరోపణలు నిజమేనేమో, అందుకే మాట్లాడకుండా లీగల్ షీల్డ్ వెనుక దాక్కుంటున్నారు అనే సందేహాలకు ఆస్కారం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో కేటీఆర్ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులకు లీగల్ నోటీసులు పంపిన ఘటనలు చూశాం. అయితే, భారతదేశంలో లీగల్ నోటీసు నోటీసుగానే మిగిలిపోయి, అవమాన నష్టపరిహారం కేసులు కోర్టుల్లో ఏళ్ల తరబడి సాగుతాయి. రాజకీయాల్లో ఎన్నికల ఫలితాలు, ప్రజాభిప్రాయం క్షణాల్లో మారిపోతుంటాయి. అలాంటప్పుడు న్యాయపరమైన నోటీసులు ఇచ్చి ప్రకటనలకు పరిమితమవ్వడం కంటే, మైక్ ముందు నిలబడి ఆధారాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తేనే పొలిటికల్ మైలేజ్ దక్కుతుంది. లీగల్ మార్గాన్ని ఆశ్రయించడం ద్వారా ఆరోపణలను మరింత కాలం వార్తల్లో సజీవంగా ఉంచినట్లవుతోందనే విమర్శలు కూడా ఉన్నాయి. బీఆర్ఎస్ వర్గాలు మాత్రం తమ లీగల్ వ్యూహాన్ని గట్టిగా సమర్థించుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేందుకు అసత్య ప్రచారాలు చేస్తోంది అని వారు ఆరోపిస్తున్నారు. రాజకీయంగా మీడియా సమావేశాలు పెట్టి ఎన్ని కౌంటర్లు ఇచ్చినా, సామాజిక మాధ్యమాలు, అనుకూల మీడియా ద్వారా తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నందున.. దానికి చట్టపరమైన చెక్ పెట్టడమే సరైన మార్గమని పార్టీ భావిస్తోంది. నోటీసులు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో దుష్ప్రచారం చేసేవారిలో ఒక రకమైన భయం ఏర్పడుతుందని గులాబీ నేతలు వాదిస్తున్నారు. పొలిటికల్ మైండ్ గేమ్‌లో డిఫెన్స్ ఎప్పుడూ వీక్‌నెస్‌ను సూచిస్తుంది . అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజేపిలు బీఆర్ఎస్ బలహీనతలను పసిగట్టి వరుసగా ఆరోపణల వర్షం కురిపిస్తున్న వేళ.. బీఆర్ఎస్ కేవలం లీగల్ సెల్ కారెక్టర్‌కే పరిమితమైతే రాజకీయంగా తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. ప్రజలు నాయకుల నుంచి పదునైన వాగ్దాటిని, ప్రజాక్షేత్రంలో వీరోచిత పోరాటాన్ని కోరుకుంటారు తప్ప, న్యాయవాదుల కాగితపు పోరాటాలను కాదని అంటున్నారు.

# అవినీతి అధికారులకు సెక్రటేరియట్‌లో లాబీయింగ్



**హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నెలకు సగటున 20 నుంచి 25 కేసుల వరకు నమోదు చేస్తూ లంచగొండి అధికారుల పాలిట సింహస్వప్నంగా మారుతున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం, అక్రమాస్తుల కేసుల్లో దాడులు జరగడం రోజువారీ వార్తల్లో చూస్తూనే ఉన్నాం. అయితే, అలా రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన అధికారులు ఆ తర్వాత ఏమవుతున్నారు? కోర్టుల్లో శిక్షలు పడుతున్నాయా అంటే.. సచివాలయంలోని కొన్ని విభాగాల మద్దతుతో, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని విచారణ నుంచి హాయిగా తప్పించుకుంటున్నారనే సంచలన నిజాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ ప్రభుత్వానికి సమర్పించిన న నివేదిక ప్రకారం.. ఏసీబీ అధికారులు విచారణ పూర్తి చేసి సచివాలయానికి ప్రాసిక్యూషన్ అనుమతి కోసం పంపినప్పుడు తీవ్ర ఆలస్యం జరుగుతోంది. ప్రత్యక్షంగా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారుల కేసులను కూడా ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఆ తర్వాత వాటిని కోర్టు విచారణ దాకా వెళ్లకుండా, నామమాత్రపు శాఖా పరమైన విచారణ లకు బదిలీ చేసి ఏసీబీ కేసులను ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెస్తున్నారు. గడిచిన కొన్నేళ్లలో ఏసీబీ విచారణ అనుమతి కోరిన 22 కేసుల్లో ప్రభుత్వం అనుమతి నిరాకరించి, కేసులను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.అవినీతి నిరోధక చట్టం ప్రకారం ఉన్న సెక్షన్ 17ఎ నిబంధనను ప్రభుత్వ అధికారులు తమకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అయితే దీనిపై అక్టోబర్ 16న స్పందించిన భారత అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అధికారిక విధులు నిర్వహించడంలో తీసుకునే నిర్ణయాలకు మాత్రమే సెక్షన్ 17ఎ రక్షణ కల్పిస్తుంది. లంచం అడగడం లేదా తీసుకోవడం అనేది ఏ రకంగానూ అధికారిక విధి కిందకు రాదు. కాబట్టి రెడ్ హ్యాండెడ్‌గా లంచం తీసుకుంటూ పట్టుబడే అధికారులను విచారించడానికి ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరం లేదు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సచివాలయంలో అవినీతి అధికారులను కాపాడుతున్న బలమైన లాబీ కి చెక్ పెట్టాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వ్యవస్థాపకులు ఎం. పద్మనాభరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మార్గదర్శకాల ప్రకారం, లంచం కేసుల్లో పట్టుబడిన అధికారులపై సెక్షన్ 17ఎ అనుమతి నెపంతో విచారణను నిలిపివేయకుండా ఏసీబీని నేరుగా ప్రాసిక్యూషన్‌కు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సచివాలయమే అవినీతిపరులకు రక్షణ కవచంగా మారితే సమాజంలోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## చిల్లర కోసం గొడవ

-మొదటిపేజీ తరువాయి

బస్సు ఎక్కారు. ఆమెతో పాటు ఉన్న బాలుడికి టికెట్ తీసుకోవాలని మహిళా కండక్టర్ సూచించారు. అయితే, మొదట టికెట్ తీసుకోవడానికి ప్రయాణికురాలు నిరాకరించింది. కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం బాలుడికి టికెట్ తీసుకునేందుకు అంగీకరించారు. టికెట్ కోసం కండక్టర్?కు ప్రయాణికురాలు డబ్బులు ఇచ్చారు.

**చిల్లర విషయంలో పెరిగిన వివాదం**

టికెట్ ఇచ్చిన కండక్టర్ ప్రయాణికురాలు దిగేటప్పుడు మిగిలిన చిల్లర తీసుకోవాలని సూచించారు. అయితే, ఇప్పుడే చిల్లర ఇవ్వాలని ప్రయాణికురాలు పట్టుబట్టింది. దీంతో మరోసారి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో మిట్టగూడెం స్టాప్ రావడంతో ఆమె బస్సు దిగేందుకు ప్రయత్నం చేశారు. పరిస్థితి తీవ్రం కావడంతో ప్రయాణికురాలిని అశ్వాపురం పోలీస్? స్టేషన్‌కు తీసుకెళ్లాలని కండక్టర్ నిర్ణయం తీసుకున్నారు.

**కదులుతున్న బస్సు కింద పడి గాయాలు**

బస్సును ముందుకు నడపాలని డ్రైవర్‌కు కండక్టర్ సూచించింది. బస్సు కదులుతున్న సమయంలో ప్రయాణికురాలు కండక్టర్?ను నెట్టివేసినట్లు సమాచారం. దీంతో కండక్టర్ కదులుతున్న బస్సు వెనుక చక్రాల కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె కాలికి తీవ్ర గాయాలయ్యాయి.

**మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు**

సమాచారం అందుకున్న వెంటనే బాధితురాలిని 108 అంబులెన్స్‌లో భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఎల్లయ్య తెలిపారు. "మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్నాం. పూల మార్కెట్?లో మహిళ, వాళ్ల అబ్బాయి బస్సు ఎక్కారు. బాలుడి హాఫ్ టికెట్ కోసం రూ.100 ఇచ్చింది. కండెక్టర్ చిల్లర లేదని చెప్పింది. వాళ్లు గొడవ పడ్డారు. హనుమాన్ ఆలయంవద్ద 10 నిమిషాలు బస్సు ఆపాను. కండెక్టర్ పోలీస్ స్టేషన్‌కు పోదామని చెప్పింది. కొంచెం దూరం వెళ్లాక ప్రయాణికురాలు స్టేషన్ రానని చెప్పింది. బస్సు స్లో అవుతుంటే కండక్టర్‌ను ప్రయాణికురాలు తోసేసింది"

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై ఏఐ నిఘా



-మొదటిపేజీ తరువాయి

రాత్రిపూట లారీలు, ట్రక్కులతో వచ్చి తరచూ వ్యర్థాలను పారేస్తున్నారు. గచ్చిబౌలి - నానక్‌రామ్‌గూడ, పెద్దఅంబర్‌పేట్- బాటసింగారం, పటాన్‌చెరు - శంకర్‌పల్లి, అలాగే మేడ్చల్ - షమీర్‌పేట్ మార్గాలలో ఈ సమస్య అధికంగా ఉంది.

**మల్టీ-వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్**

ఔటర్ రింగ్ రోడ్డుపై ట్రాఫిక్‌ను నిర్వహించడానికి సైబరాబాద్ పోలీసులు, హెచ్ఎండీఏ సహకారంతో ఏఐ ఆధారిత 'మల్టీ - వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్?'ను ప్రవేశపెడుతున్నారు. తరచుగా ప్రమాదాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు జరిగే 14 ప్రాంతాలను కవర్ చేస్తూ, శంషాబాద్ నుంచి మేడ్చల్ వరకు 70 కిలోమీటర్ల మేర ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఉల్లంఘనలను గుర్తించి, పరిష్కరించగల సామర్థ్యం ఈ కెమెరాల ముఖ్య లక్షణం. రియల్? టైంలో ఈ-చలాన్లను జారీ చేయడాన్ని సులభతరం చేయడానికి ఉపయోగపడుతుంది.

**నాలుగు కెమెరాలు ఏర్పాటు**

ప్రస్తుతం ఈ వ్యవస్థను బంజారా హిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తోపాటు సైబరాబాద్ కమిషనరేట్‌తో అనుసంధానించారు. ఓ ప్రదేశంలో రోడ్డుకు ఇరువైపులా నాలుగు కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ప్రతి కెమెరా 16 రకాల సంఘటనలు లేదా ఉల్లంఘనలను గుర్తించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అక్రమ వ్యర్థాల డంపింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలలో, సర్వీస్ రోడ్ల వెంట అలాగే ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలో ఇలాంటి కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

## రైస్ మిల్లర్ల అక్రమాలపై ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి



టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఇందులో భాగంగా ఎఫ్‌సీఐకి 59.60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన సన్నలు రకం ధాన్యాన్ని, మిల్లింగ్ కోసం తీసుకున్న కొందరు మిల్లర్లు, ఆ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకున్నట్లు అధికారుల దర్యాప్తులో గుర్తించారు. ఆ స్థానంలో బయటి రాష్ట్రాల నుంచి తెప్పించిన నాసిరకం, చౌకైన దొడ్డు బియ్యాన్ని ఎఫ్‌సీఐకి పంపి మోసానికి పాల్పడ్డారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ టాస్క్‌ఫోర్స్ బృందాలు రైస్ మిల్లుల్లో నిర్వహించిన తనిఖీల్లో, ఈ అక్రమాలు వెలుగుచూశాయి. మిల్లుల నుంచి సేకరించిన శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించగా అవి సన్న రకం బియ్యం కాదని తేలినట్లు అధికారులు స్పష్టం చేశారు.

**మూడు జిల్లాలో 14 మంది అరెస్టు**

నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులు సన్న రకం కేటాయింపులకు బదులుగా 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని అప్పగించారని దర్యాప్తులో అధికారులు వెల్లడించారు. దీనివల్ల బోనస్ రూపంలోనే ప్రభుత్వానికి రూ.1.69 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తేల్చారు. మరో 45,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మళ్లించేందుకు కుట్ర పన్నగా, పౌర సరఫరాల శాఖ అధికారులు సకాలంలో స్పందించి సరఫరాలను నిలిపివేశారు. దీంతో రూ.242 కోట్ల బోనస్ సొమ్ము దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యం అక్రమ మళ్లింపు, నమ్మకద్రోహం, కుట్రపూరితంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడం, వంటి తీవ్రమైన ఆరోపణల ఆధారంగా సీఐడీ అధికారులు రంగంలోకి దిగి మొత్తంగా 14 మందిని అరెస్టు చేశారు. ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్?ను జాకారం జాతీయ రహదారిపై సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్?లోని జమ్మికుంట సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించి, బియ్యం మళ్లింపు వ్యవహారంలో ముగ్గురు కీలక మిల్లర్లను అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ వరలక్ష్మి రైస్ మిల్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు.

**సివిల్ సప్లైస్ అధికారుల పాత్రపై ఆరా**

ప్రభుత్వాన్నికి బకాయిలు చెల్లించని డిఫాల్టర్ మిల్లర్ల మిల్లులు, యంత్రాలు, రవాణా వాహనాలు, వ్యక్తిగత ఆస్తులను జప్తు చేసేందుకు చట్టపరమైన ప్రక్రియ ప్రారంభించారు. అక్రమార్కుల బ్యాంకు ఖాతాలను నిలిపివేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. గడిచిన పదేళ్లకుపైగా జరిగిన సీఎంఆర్ లావాదేవీలపై సమగ్ర ఆడిట్‌కు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ధాన్యం కేటాయింపులు, కన్వర్షన్ అనుమతుల్లో సివిల్ సప్లైస్ అధికారుల పాత్ర ఉందా అనే కోణంలో సీఐడీ ఆధారాలు సేకరిస్తోంది.

# కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నుకలిసిన బచ్చలకూరి కృష్ణ ప్రసాద్

- సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్



**గరిడేపల్లిసి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ఏఐసిసి పిలుపు మేరకు హుజూర్నగర్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాలతో సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతనసూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినఓట్ బచావో - దేశ్ బచావో" కార్యక్రమంలో. తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి పరిశీలకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాం భూపాల్ రెడ్డి ా×జజ సభ్యులు ,ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి సమావేశం లో పాల్గొన్న సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ సూర్యాపేట జిల్లాలో హుజూర్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు పని చేయాలని వారు అన్నారు

# మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ ఆధ్వర్యంలో





**ఘనంగా లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలు**

**నాగలవంచ గ్రామంలో లో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని: ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలను చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో మేళవిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పలువురు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలుదలింగాల కమల్‌రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడాలనే సందేశాన్ని నాయకులు చాటారు. జన్మదిన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కమల్‌రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకటరామారావు, వంకాయలపాటి లచ్చయ్య, పొనుగోటి రత్నాకర్, గడ్డం శ్రీను, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్, పోటు నాగేశ్వరరావు, సర్పంచ్ కొమ్ము ప్రభు, సర్పంచ్ చాపల మడుగు వీరాబాబు, కొండూరి పరిశుద్ధరావు, ఓబినబోయిన అచ్చయ్య, చిట్టిమోదు రాంబాబు, తుమ్మలపల్లి శ్రీను, బండి రామారావు, గోగుల నరసింహరావు, కాలంగి డేవిడ్, పిన్నెల్లి శ్రీను, కొమ్ము కృష్ణయ్య, పూర్ణయ్య, కొండలరావు, పర్సాగాని గోపి, ఐతం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల నిరీక్షణకు తెర, ప్రజల సంబరాలు, ఎట్టకేలకు మోక్షం



అభివృద్ధి పనులను ప్రారంభించిన, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్

**(సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి ఎదురుగా 7వ వార్డు పరిధి శ్రీనివాస్ నగర్ కాలనీ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది; ఆదివారం స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి పనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు; ఈ సందర్భంగా 7వ వార్డు సభ్యుడు ఆరిఫ్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, గ్రామ పంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ ప్రత్యేక చొరవతో నేడు పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు; వార్డులోని మరో రెండు గల్లీలలో కూడా తదుపరి బడ్జెట్‌లో నిధులు కేటాయించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు; అనంతరం ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ మంజీరా పాఠశాల ఉండేదని, నిత్యం వెయ్యి మంది విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన మార్గమైనప్పటికీ ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం నోచుకోలేదని గుర్తుచేశారు; అత్యవసర ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ గ్రామమంతటా క్రమపద్ధతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# నందారం నరసింహ గౌడ్ నివాసంలో ప్రజాప్రతినిధుల ఆత్మీయ విందు

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి



**అమీన్‌పూర్,అక్టోబర్ 25(సీ కే న్యూస్ ప్రతినిధి):**అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ నివాసంలో ఆదివారం ప్రజాప్రతినిధుల ఆత్మీయ విందు సందడిగా నెలకొంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ ప్రముఖులకు సాదర స్వాగతం పలికి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నేతలందరూ కలిసి మధ్యాహ్న విందులో పాల్గొని ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, నందారం నరసింహ గౌడ్ నివాసానికి రావాలని చాలాకాలంగా అనుకుంటున్నానని, వివిధ కార్యక్రమాల కారణంగా ఇంతకాలం కుదరలేదని తెలిపారు. సమయం కుదరడంతో ఇక్కడికి వచ్చి అందరితో కలిసి భోజనం చేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.
విందు సందర్భంగా స్థానిక అభివృద్ధి అంశాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నాయకుల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ ఆత్మీయ సమావేశం నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.
ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి చేనులో అంతర పంటగా గంజాయి సాగు

**బోథ్ మండలం పట్నాపూర్ శివారులో రెండు వేర్వేరు కేసుల్లో 33 గంజాయి మొక్కలు స్వాధీనం**

**స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ రూ.3.30 లక్షలు**

**గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**



**సికె.న్యూస్.బోథ్:**బోథ్ మండలం పట్నాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లో పత్తి పంట మధ్య అంతర పంటగా అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై బోథ్ పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, మొత్తం 33 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ సుమారు రూ.3,30,000 ఉంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.

**మొదటి కేసు వివరాలు:**

ఈ నెల 24వ తేదీ ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం సిబ్బందితో కలిసి పట్నాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పత్తి చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న నిందితుడు రాములు కొమ్రం ను గుర్తించారు. ఈ కేసులో మొత్తం 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 8 మొక్కలు ఐదు అడుగుల ఎత్తు, 7 మొక్కలు నాలుగు అడుగుల ఎత్తు, 2 మొక్కలు మూడు అడుగుల ఎత్తు ఉన్నాయి. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,70,000 విలువైన గంజాయి మొక్కలను సీజ్ చేశారు.

**రెండో కేసు వివరాలు:**

అదే రోజు మధ్యాహ్నం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పోలీసు సిబ్బంది పట్నాపూర్ గ్రామ శివారులోని మరో వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ పత్తి చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న నిందితుడు సిదం చిత్రు ను గుర్తించారు. ఈ కేసులో మొత్తం 16 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 7 మొక్కలు ఐదు అడుగుల ఎత్తు, 9 మొక్కలు నాలుగు అడుగుల ఎత్తు ఉన్నాయి. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,60,000 విలువైన గంజాయి మొక్కలను సీజ్ చేశారు.

**నిందితుల వివరాలు:**

1. రాములు కొమ్రం(37), ం/శీ గంగారాం, పట్నాపూర్ గ్రామం, బోథ్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
2. సిదం చిత్రు (50), సిదం జంగు, తాకిగూడ గ్రామం, గుడిహత్నూర్, ప్రస్తుతం పట్నాపూర్ గ్రామం, బోథ్ మండలం.

విచారణలో రెండో కేసులోని నిందితుడు పట్నాపూర్ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నట్లు, తన బంధువుకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. గంజాయి వినియోగించే అలవాటు ఉండటంతో, గంజాయి నుంచి సేకరించిన విత్తనాలను ఉపయోగించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పత్తి చేనులో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి సాగు చేయడం, వినియోగించడం, విక్రయించడం, అక్రమ రవాణాకు పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా ర్యాలీలో తల్వార్‌తో సంచరించిన వ్యక్తిపై కేసు నమోదు,అరెస్ట్

- ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా ఆయుధాలతో సంచరించరాదు
- ఆయుధాల చట్టం ప్రకారం ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- ఇచ్చోడ ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్ కుమార్.




**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**దసరా పండుగ ర్యాలీలో తల్వార్‌తో సంచరిస్తూ ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా వ్యవహరించిన వ్యక్తిపై ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈచ్చోడ మండలం ధాబా-బి గ్రామానికి చెందిన టేకులే గణపతి (23) ఈ నెల 20వ తేదీన దసరా పండుగ ర్యాలీలో చేతిలో తల్వార్ పట్టుకొని సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, గ్రామ పోలీసు అధికారి విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రామ్ రెడ్డి సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని పరిశీలించారు. తల్వార్‌తో ర్యాలీలో పాల్గొంటున్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నంబర్ 492/2026, ఆయుధాల చట్టంలోని సెక్షన్ 27(1) ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఆయుధాలతో సంచరించరాదు. పండుగలు, ఉత్సవాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ ఎస్‌హెచ్ఓ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# హరీష్ రావును కలిసిన గడ్డపోతారం మున్సిపల్ ప్రజాప్రతినిధులు..

దసరా శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



**గడ్డపోతారం, అక్టోబర్ 25(సీ కే న్యూస్):**తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును గడ్డపోతారం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేంద్ర గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు హరీష్ రావును కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు కు పూర్తి బాధ్యత స్థానిక ఎంఎల్ఏ దే.



- డంపింగ్ యార్డు రద్దు కొరకు జరిగే పోరాటానికి మా సంపూర్ణ మద్దతు.
- రాఘవా చారి, కన్వీనర్, పాలమూరు అధ్యయన వేదిక.

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి.కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 25:**సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలని సిద్దాపూర్ గ్రామంలో 22 రోజులుగా నిరవదిక రిలే నిరహార దీక్షలు జరుగుతున్న జరుగుతున్నాయి. ఈ దీక్షలో 22 వ రోజు కోడిచర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ రిలే నిరహార దీక్షలకు పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవా చారి హాజరై మద్దతుతెలిపారు,ఈసందర్భంగారాఘవాచారి,మాట్లాడుతూ... పాలకులు వ్యాపార దృక్పథంతో వ్యవహరించటం వల్లనే ఈ రోజు మనకు ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రజలకు పని కల్పియాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల కొరకు వారి లాభాల కొరకు పని చేస్తున్నాయి అన్నారు. ఇక్కడ జరుగుతున్న పోరాటం మానవీయ పోరాటం, ఈ పోరాటంలో ప్రజలందర్నీ ఐక్యంగా కలుపుకుని పోవాలని, తప్పకుండా విజయం సాధిస్తాం అన్నారు. డంపింగ్ యార్డు కు వ్యతిరేకంగా మాట్లాడే వారిని స్వాగతించాలని, అనుకూలంగా వ్యవహరించే వారిని ఈ ప్రాంతంలోకి రానివ్వకూడదు అన్నారు. ఈ డంపింగ్ యార్డు కు పూర్తిగా స్తానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని, ప్రజలా రాజకీయాల,తేల్చుకోవాలన్నారు. ఎవరైనా అటూ ఇటూగా ఉంటే వారికి అర్థమయ్యే విధంగా చెప్పి పోరాటంలోకి వచ్చేవిధంగా ప్రయత్నం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి తమ పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని, తప్పకుండా ఈ పోరాటం విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు రాష్ట్రంలో మూడు రకాల పోరాటాలు జరుగుతున్నాయని, ఒకటి కాలుష్య వ్యతిరేక పోరాటం, రెండోవది నీటి పోరాటం, మూడవది యువతకు ఉపాధి కొరకు జరిగే పోరాటం . ఈ రోజు ఎలినోవా అని చెప్పు పాలకులు కరువును సృష్టించి విపరీతంగా నిత్యావసరాల ధరలు పెంచి పేదోడి కి ఆహారం లేకుండా చంపే కుట్ర జరుగుతుందని, డబ్బున్నోడు తప్పా డబ్బు లేనోడు బ్రతకలేని పరిస్థితికి తీసుకొస్తున్నారని అంతా కార్పొరేట్ల కోసం తప్ప ప్రజల కోసం ప్రభుత్వాలు లేవని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఐజాఏ జీఐజా) చైర్మన్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రవీంద్రనాథ్, రాజేందర్ రెడ్డి, శ్రీధరా చారి, నాగేష్ నాయక్, నరేందర్ రెడ్డి, శ్రీను, బాబు రాజు నాయక్, మహేష్ మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## వసతి గృహాల్లో పరిశుభ్రత, ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలి: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సిరాజుద్దీన్ అహ్మద్



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**
వనపర్తి: జిల్లాలోని ౧+వీ=ూ, ౧+వీ=జీజ, ౧+ూఔ=ూ/జీజ (డీ) జూజు వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం, ఆహార భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, ఫుడ్ సూపర్వైజర్లు, వంట సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.
విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడంతోపాటు ఫుడ్ పాయిజనింగ్, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటగది, స్టోర్ రూమ్, మెస్ హాల్, పాత్రలు కడిగే ప్రదేశం, విద్యార్థుల గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు.
విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు ప్రిన్సిపాల్, వార్డెన్ లేదా ఫుడ్ సూపర్వైజర్ ఆహార నాణ్యతను పరిశీలించి ఫుడ్ టేస్టింగ్ నిర్వహించాలని, వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలను ఉపయోగించకూడదని తెలిపారు.ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు, ఈగలు, ఎలుకలు, ఇతర కీటకాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం అందించాలని సూచించారు.వసతి గృహాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని, పరిశుభ్రత, ఆహార నాణ్యత, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులకు సురక్షితమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని సిరాజుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి సతీమణి గౌళ్ళ యశోదమ్మ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందింది.... విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.....
వీరి వెంట,రాజారెడ్డి,సర్పంచు రాజు, వెంకటేష్ నాయుడు,నరసింహులు,తిరుమలేష్,రామకృష్ణ,గంగాధర్, హనుమంతు,తిమ్మప్ప,మాలిక్,అరవింద్, రాము, ప్రభాకర్, జగదీష్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు...

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం

**రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి: రాజభూపాల్ గౌడ్**

**నవంబర్ 6లోగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 25:** మహబూబ్నగర్--రంగారెడ్డి హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో షాద్నగర్లో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకుడు దేపల్లి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించగా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజభూపాల్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు వంటి రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఉండాలని, రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, నవంబర్ 1న హైదరాబాద్లో నిర్వహించనున్న బీజేపీ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, భూపాల్ చారి, ఇస్నత్ శ్రీనివాస్, విఠల నరసింహ, మోహన్ సింగ్, జిల్లా ఎన్నికల సహ కన్వీనర్ ప్యాట అశోక్ ఎన్నికల సహ కన్వీనర్ లు వంశీకృష్ణ, చట్ల వెంకటేష్, ఉమా మహేశ్వరి, శ్యామ్ సుందర్, బోయ అశోక్, రాజ్ నాయక్తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ధరూర్ లో ఉచిత హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే .....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** : ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో రైతు వేదిక భవనం నందు అనంత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల
ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.
ఉచిత హెల్త్ క్యాంపు ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు .
ఎమ్మెల్యేకి డాక్టర్ నరసింహులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చిన ఘనంగా సత్కరించారు....
మొదట ఎమ్మెల్యే మోకాళ్ల నొప్పి చికిత్సను పొందడం జరిగింది....
డాక్టర్ గారు మాట్లాడుతూ ....
ప్రస్తుతం లెనోవా ప్రభావం ఉండడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు తో వారికి ఎమ్మెల్యే సూచన మేరకు గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు ఉచితంగా వైద్య చికిత్స అందించాలని అనంత మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో మోకాలు నొప్పితో బాధపడుతున్న వారికి అదే విధంగా షుగర్ బీపీ వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సను జరుగుతుంది అదేవిధంగా మా ఆసుపత్రి నందు కూడా నిరుపేదలకు ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా వైద్యము అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ...
గద్వాల ప్రాంతంలో డాక్టర్ నరసింహులు తెలియని వారు ఎవరు లేరు డాక్టర్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ధరూర్ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ మోకాళ్ళ నొప్పులు యాక్సిడెంట్ అయి ముఖాలు విరిగిన వారికి మహబూబ్నగర్ లో మెరుగైన వైద్య చికిత్సను అందిస్తారు గద్వాల నుండి చాలామంది మహబూబ్నగర్ ప్రాంతాలకు వెళ్లి వెళ్లి చికిత్స అని పొందడం జరుగుతుంది. గద్వాల ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని డాక్టర్ అనంత హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుంది.హెల్త్ క్యాంప్ ను ఈ గ్రామంలో కాకుండా పలు గ్రామాలలో నిర్వహించాలి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్ కి సూచించారు..ప్రస్తుతం ఎలినోవా ప్రభావంతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కోవడం జరుగుతుంది. ఇలాంటి కష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఉచితంగా వైద్యము అందించడం జరుగుతుంది అవకాశంలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు జి వేణుగోపాల్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ డిఆర్ విజయ్, నాయకులు డివై రామన్న, సంజీవ్, డాక్టర్ నరసింహులు, డాక్టర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న ఖమ్మం నగర నివాసి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**అత్యవసరంగా రక్తం అవసరమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి రక్తదానం చేసి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఖమ్మం నగరానికి చెందిన సామినేని శేషగిరిరావు.
నగరంలోని స్తానిక ప్రైవేట్ హాస్పిటల్ లో మోకాలి సర్జరీ నిమిత్తం అడ్మిట్ అయిన పేషెంట్ సిహెచ్ వెంకటేశ్వరరావు కి అత్యవసరంగా రక్తం అవసరమని వాట్సప్ గ్రూపుల్లో పెట్టిన పోస్ట్ నకు స్పందించిన సామినేని శేషగిరిరావు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు.వీరు మండలంలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం పెద్ద నర్సయ్య అల్లుడుకావడం విశేషం.ఆపద సమయంలో రక్తదానం చేయడం ద్వారా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.
రక్తదానం ప్రాణదానంతో సమానం అనే సందేశాన్ని చాటుతూ,ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన చేసిన సేవ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన సామినేని శేషగిరిరావు ను పలువురు అభినందిస్తున్నారు.

## పరిశ్రమతో ప్రజలకు ప్రాణహనీ, జీవిక స్టీల్ పరిశ్రమకు వ్యతిరేకంగా రైతుల రాస్తారోకో!

పొల్యూషన్ తో దెబ్బతింటున్న పంటలు,



**(సీ కే న్యూస్) చేగుంట** :చేగుంటలో మండల కేంద్రంలోని గల జీవిక స్టీల్ పరిశ్రమ వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతోందని ఆరోపిస్తూ రైతులు కంపెనీ ముందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. చేగుంట మండల కేంద్రంలోని జీవిక స్టీల్ పరిశ్రమతో చుట్టూ గ్రామాలలో తీవ్ర నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడుతోందని, వ్యవసాయ పంట పొలాల్లో దుమ్ము,ధూళితో పంటలు నష్టపోతున్నాయని రైతులు, ఉల్లితిమ్మహి పల్లి, చుట్టూ ఉన్న గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రైతులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు కలిసి కంపెనీ ముందు టెంట్ వేసి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. వెంటనే కంపెనీ అనుమతులు రద్దు చేసి జీవిక కంపెనీని తొలగించాలని వారు డిమాండ్ చేస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,ఈ సందర్భంగా రైతు మంగ స్వామి మాట్లాడుతూ "జీవిక స్టీల్ పరిశ్రమ వల్ల మా బోర్లు, బావుల నీరు కలుషితమై తాగడానికి కూడా పనికిరాకుండా పోయిందని . పరిశ్రమ నుండి వచ్చే దుమ్ము, పొగతో తన మూడు ఎకరాల వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. పశువులకు కూడా రోగాలు వస్తున్నాయి. అన్నారు,గతంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, పీసీబీ అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కంపెనీని మూసివేయాలని లేకపోతే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తాం. మా భూములు, మా ప్రాణాలు కాపాడండి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు రంగయ్య గారి రాజి రెడ్డి, అలీ, డిష్ రాజు, మంచి కట్ల శ్రీనివాస్, వంశీ, ఎర్ర యాదగిరి,చేగుంట,అంజి ఉల్లి తిమ్మాయి పల్లి రైతులు, గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన ౧=ూ పార్టీలోకి ముక్రా దీ ఉపసర్పంచ్ భగవాన్ చేరిక మరియు దీ=ూ కాంగ్రెస్ నాయకుల చేరికలు

- గుడిహత్నూర్ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: రాథోడ్ బాపురావు
- అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు
- ఊర్వేత రోహిత్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలంగాణ రక్షణ సేన ౧=ూ పార్టీ వర్కింగ్ రూప్ సింగ్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాథోడ్ బాపురావు గార్ల చేతుల మీదిగా చలో ఇంద్రవెల్లి సాంగ్ విడుదల



**సికె.న్యూస్. గుడియత్నూర్**ఆదిలాబాద్ జిల్లా : గుడిహత్నూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన దీ=ూ కాంగ్రెస్ నాయకులు ఊర్వేత రోహిత్ పెట్ల మహేందర్ మాణిక్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (౧=ూ )పార్టీలో స్వచ్ఛందంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్తో కలిసి జిల్లా అధ్యక్షులు బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు వారికి లిపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి చలో ఇంద్రవెల్లి సాంగ్ విడుదల చేశారు. అంతకుముందు అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాథోడ్ బాపురావు గారు మాట్లాడుతూ, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ప్రవేశపెట్టిన పాంచజన్య పథకాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలంగాణ రక్షణ సేనలో ౧=ూ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు తను ఎమ్మెల్యేగా చేసినప్పటి అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుకు తెచ్చుకున్నారు ప్రస్తుతం అభివృద్ధి కుంటుపడిపోయిందని స్థానికులు వాపోయారు. గుడిహత్నూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ఇతర పార్టీల నుంచి తెలంగాణ రక్షణ సేనలో చేరడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన ౧=ూ పార్టీ ఇతర అతర నియోజకవర్గ ఇంచార్జ్ లు మరియు జిల్లా నాయకులు మండలల నాయకులు ౧=ూ పార్టీ నాయకులు, ౧=ూ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చేగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, కాశబోయిన భాస్కర్ ఎన్నిక,

- కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తా,
- కాంగ్రెస్ పార్టీతోనే అబివృద్ధి,
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తా,
- దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి,
- కృతజ్ఞతలు తెలిపిన, నూతన అధ్యక్షులు భాస్కర్,




**అక్టోబర్ 25 (సీకే న్యూస్) :**చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కాశబోయిన భాస్కర్ ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ, తనను ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్తానని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మండలంలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఆయన ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కన్నుల పండుగగా వేడుకలు

### కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్** :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, తెలంగాణ జానపద పాటలు, మహిళల కోలాటాలు, ఉత్సాహభరితమైన నృత్యాలతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి. మౌనిక ఐపీఎస్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది, హోంగార్డులు, వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రకృతి అందాలకు ప్రతీకగా నిలిచే తంగేడు, గునుగు తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీసు విధుల్లో నిరంతరం నిమగ్నమై ఉండే అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి పండుగలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, కుటుంబ బంధాలకు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు.

బతుకమ్మ పండుగలో పూలను అందంగా పేర్చి గౌరమ్మను పూజించడం, మహిళలంతా ఒక్కచోట చేరి వలయాకారంలో బతుకమ్మ ఆడుతూ జానపద పాటలు పాడటం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని తెలిపారు. ప్రకృతిని ఆరాధించడం, పూల ప్రాధాన్యతను చాటిచెప్పడం, మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడం ఈ పండుగ ప్రత్యేకతలని పేర్కొన్నారు.

వేడుకల్లో భాగంగా పోలీసు కార్యాలయాలు, వివిధ విభాగాలకు చెందిన మహిళా సిబ్బంది అందంగా అలంకరించిన బతుకమ్మలను ప్రదర్శించారు. అత్యంత సుందరంగా అలంకరించిన బతుకమ్మలకు జిల్లా ఎస్పీ బహుమతులు అందించి సిబ్బందిని ప్రోత్సహించారు. అనంతరం అందరూ కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు. పోలీసు కుటుంబాల మధ్య స్నేహభావం, ఐక్యత, ఆత్మీయతను పెంపొందించేలా ఈ వేడుకలు కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, మహిళా పోలీసు సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాగులవంచలో శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచభగవాన్ శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రోగ్రామ్ మొబిలైజేషన్‌లో భాగంగా నాగులవంచ భజన మండలిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి యువజన విభాగం ఖమ్మం జిల్లా యూత్ కోఆర్డినేటర్ చి. గోపాలరావు, సంతోష్ కుమార్, విజయ్ కుమార్, రామలింగయ్య, జిల్లా మహిళా యూత్ కోఆర్డినేటర్ సింధు శ్యామల, పద్మావతి,గ్రామ ఉపసర్పంచ్ శరత్, బండి రామకృష్ణ, బట్టు లక్ష్మీనారాయణ, తోటకూరి చైతన్య, సాయి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పుట్టుచీర మహోత్సవానికి హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో జి.శ్రీనివాసులు కుమార్తె సౌమ్యశ్రీ పుట్టుచీర మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు హాజరై,చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు....ఈ కార్యక్రమంలో అంజి, తిరుమలేష్, సాయి,జయరాముడు, వీరబ్రహ్మం,నరసింహులు,శివ గోపాల్, ప్రభాకర్,వీరేష్, అరవిందు,రవి నాయక్, రాముడు, తిమ్మప్ప, నరసింహులు, వెంకటేష్, ప్రవీణ్, కృష్ణ, మోహన్, భీమేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## గౌళ్ళ యశోదమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి సతీమణి గౌళ్ళ యశోదమ్మ గుండెపోటుతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని వెంటనే లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆయె పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళు లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచు రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయం నందు ఏఐసిసి సెక్రటరీ రవీందర్ దాసు ను సన్మానించిన - టిపిసిసి వైస్ చైర్మెన్ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ మల్ల శ్రీనివాస్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయం నందు డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్వర్యంలో గద్వాలకు విచ్చేసిన ఏఐసిసి సెక్రటరీ శ్రీ రవీందర్ దాసు ని దరూర్ రవి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు...

## ఘనంగా మాజీ మంత్రి గోడం రామారావు వర్ధంతి



**సికె. న్యూస్ బజార్హత్నూర్:** జాతర్లలో సమాధి వద్ద ప్రత్యేక పూజలుచేసిన ఎంపీ గోడం నగేష్ గారు.

రోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌ శ్రీ గోడం నగేష్ గారు స్వగ్రామమైన జాతర్ల గ్రామంలో మాజీ మంత్రి గోడం రామారావు గారి 17వ. వర్ధంతి వేడుకలను నిర్వహించారు.

సందర్భంగా ఆదివారం జాతర్ల గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆయనకు నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.

కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు మండల పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నా

## భార్గవ దేశ్ పాండే వాక్యాలు తీవ్రంగా ఖండిస్తున్నాం

- డిసిసి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్.
- కాంగ్రెస్ పార్టీ నుంచి ఎప్పుడో బహిష్కరణకు గురైన నేత.. ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరికపై కొత్త ప్రచారమా?



**సికె.న్యూస్. అదిలాబాద్.** ఆదిలాబాద్ రాజకీయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలకు అర్థం లేదు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎప్పుడో బహిష్కరణకు గురైన ఒక నేత, ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరుతూ తాను కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళు_న్నానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.పార్టీ నుంచి ఎప్పుడో బయటకు వెళ్లిపోయిన వ్యక్తి, ఇప్పుడు పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేసుకోవడం రాజకీయ హాస్యాస్పదం. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ప్రచారం కంటే నిజాయితీ, నిబద్ధత, ప్రజలకు చేసిన సేవలే ముఖ్యమైనవి.

వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరికాదు. ఆదిలాబాద్ ప్రజలకు అసలు విషయాలు తెలుసు. మాటలతో కాకుండా నిజాలతో ప్రజల ముందుకు రావాలి.

# జెడ్పీటీసీ అభ్యర్థి అనురాధమ్మకు మద్దతుగా

- వైసీపీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశాయి భారతి రెడ్డి ప్రచారం



**కదిరి, అక్టోబర్ 25 సి కె న్యూస్ ప్రతినిధి**:నంబూల పూలకుంట వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి ముసలిరెడ్డి గారి అనురాధమ్మకు మద్దతుగా వైఎస్సార్ సీపీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశాయి భారతి రెడ్డి ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.నంబూల పూలకుంట మండలం పెడబల్లిలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగి ప్రజలకు చేరువ కావాలంటే మళ్ళీ వైసీపీను అధికారంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు.గత రెండున్నరేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలం అయిందని రాబోయే ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు వైసీపీ అభ్యర్థులకు మంచి మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ముసలిరెడిథ గారి హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# 5 కంపెనీలు.. 2600 కోట్లు.. ఈ వారం ఐపీఓలు ఇవే




ఇంటర్నెట్ డెస్క్: గత వారమంతా జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓదే హవా. ఈ వారం కూడా ప్రైమరీ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగనుంది. ఐదు కంపెనీలు దాదాపు రూ.2,600 కోట్ల నిధులను మార్కెట్ నుంచి సమీకరించనున్నాయి. ఇందులో ఈఏఏఏ ఇండియా అల్ట్రార్నేటివ్స్, ఎస్ఎస్‌సీ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ వంటి కంపెనీలు ఉన్నాయి. ఐపీఓ నిధులను కార్పొరేట్ అవసరాలకు, రుణాల చెల్లింపులకు కంపెనీలు వినియోగించనున్నాయి.

ఎడెల్వీస్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన ఈఏఏఏ ఇండియా ఆల్టర్నేటివ్స్ రూ.1200 కోట్ల నిధుల సమీకరణతో పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. అక్టోబర్ 26న సబ్‌స్క్రిప్షన్ మొదలై.. అక్టోబర్ 28న ముగియనుంది. ఒక్కో షేరు ధర రూ.1,585–1,665గా కంపెనీ నిర్ణయించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ ఇప్పటికే రూ.360 కోట్ల నిధులను సమీకరించింది.

వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎస్ఎఫ్‌సీ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్ రూ.668 కోట్ల నిధుల సమీకరణతో పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. అక్టోబర్ 27న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. అక్టోబర్ 29న ముగియనుంది. ధరల శ్రేణి రూ.313–330గా కంపెనీ నిర్ణయించింది. అప్పర్ ప్రైస్ బ్యాండ్ వద్ద కంపెనీ మార్కెట్ విలువ రూ.3,233 కోట్లు. రూ.150 కోట్ల విలువైన తాజా షేర్లు, 1.57 కోట్ల ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయించనున్నారు.

ఎంకే సన్స్ ఫైన్ జువెల్స్ లిమిటెడ్ రూ.275.4 కోట్ల నిధుల సమీకరణతో అక్టోబర్ 28న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. అక్టోబర్ 30న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ఒక్కో షేరు ధర రూ.153–162గా కంపెనీ నిర్ణయించింది. 1.36 కోట్ల తాజా షేర్లు, 34 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించనున్నారు.

బీఎల్ఎస్ పాలీమర్స్ లిమిటెడ్ రూ.255 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంలో ఐపీఓకు రానుంది. అక్టోబర్ 27న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. అక్టోబర్ 29న ముగియనుంది. ధరల శ్రేణి రూ.142–150గా కంపెనీ నిర్ణయించింది. 1.7 కోట్ల తాజా షేర్లు ఉన్నాయి.

బాంబే కోటెడ్ అండ్ స్పెషల్ స్టీల్ లిమిటెడ్ రూ.183.1 కోట్ల ఐపీఓతో అక్టోబర్ 29న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తుంది. నవంబర్ 2న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ధరల శ్రేణి రూ.78–82. ఈక్విటీ షేర్లను పూర్తిగా తాజా షేర్ల రూపంలో విక్రయిస్తున్నారు.

ఎఫ్‌పీఐల విక్రయాలు.. అక్టోబర్‌లో ?48,056 కోట్ల నిధులు వెనక్కి

28న జియో కంపెనీ షేర్లు లిస్టింగ్

రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ (జేపీఎల్) షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో అక్టోబర్ 28న లిస్టింగ్ కానున్నాయి.

## ఇక ఎక్స్ ద్వారా కూడా డబ్బులు పంపొచ్చు.. కొత్త ఫీచర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..!



ఇక నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్ ద్వారా కూడా డబ్బులు పంపించవచ్చు. ఈ మేరకు ఎక్స్ చీఫ్ ఎలాన్ మస్క్ తమ యూజర్ల కోసం ఆసక్తికరమైన ఫీచర్‌ను ప్రతిపాదించారు. ఎక్స్‌లో ఏదైనా పోస్ట్ నచ్చితే దాని కింద ఉన్న 'లైక్ బటన్'ను లాంగ్ ప్రెస్ చేయడం ద్వారా ఆ పోస్ట్ చేసిన వారికి ఒక డాలర్ పంపే సౌకర్యాన్ని తీసుకువస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ ఫీచర్ ద్వారా సులభంగా చిన్న మొత్తంలో డబ్బు పంపించుకునే అవకాశం కలుగుతుంది. ఎక్స్‌ను కేవలం సోషల్ నెట్‌వర్కింగ్ వేదికగానే కాకుండా ఫైనాన్షియల్ సర్వీసులతో కూడిన ఒక 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న మస్క్ విస్తృత వ్యూహంలో ఈ కొత్త ఫీచర్ ఒక భాగమని తెలుస్తున్నది. ఎక్స్ మనీ ద్వారా ఒకరికి 1 డాలర్ పంపడానికి, లైక్ బటన్‌పై లాంగ్ ప్రెస్ చేసే సదుపాయాన్ని తీసుకొస్తున్నామని మస్క్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫీచర్ ముఖ్యంగా కంటెంట్ క్రియేటర్లకు టిప్స్ ఇవ్వడానికి, వినియోగదారులకు నచ్చిన పోస్టులను ఆర్థికంగా ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఈ చెల్లింపుల ప్రక్రియ 'ఎక్స్ మనీ' ద్వారా జరుగుతుంది. ఇటీవల అమెరికాలో ప్రారంభమైన 'ఎక్స్ మనీ' సేవలు పీర్-టు-పీర్ నగదు బదిలీలకు, డిజిటల్ చెల్లింపులకు అనుమతిస్తున్నాయి. దీంతోపాటు, ఫిజికల్, డిజిటల్ లావాదేవీలకు ఉపయోగపడే 'ఎక్స్ వీసా డెబిట్ కార్డ్'ను కూడా అందిస్తున్నారు. ఈ కార్డును యాపిల్ పేకు సైతం లింక్ చేసుకోవచ్చు. అయితే ప్రస్తుతానికి 'ఎక్స్ మనీ' సేవలు, కొత్తగా ప్రతిపాదించిన ఈ 'లైక్' బటన్ పేమెంట్ ఫీచర్ కేవలం అమెరికా మార్కెట్‌కే పరిమితం. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ పేమెంట్స్ మార్కెట్లలో ఒకటైన భారత్ సహా ఇతర దేశాల్లో ఈ సేవలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయనే విషయాన్ని కంపెనీ ఇంకా స్పష్టం చేయలేదు. ఈ కొత్త ఫీచర్ అమలుకు సంబంధించిన పూర్తి వివరాలు, కాలపరిమితిని కూడా వెల్లడించాల్సి ఉంది.

## జియో రీచార్జ్: 200 రోజుల ప్లాన్.. 500జీబీ డేటా!

టెలికాం రంగంలో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో.. రిలయన్స్ జియో ఎప్పటికప్పుడు తన వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక రీఛార్జ్ ప్లాన్లను పరిచయం చేస్తోంది. ఇందులో భాగంగా రూ.2,025 ప్లాన్ ద్వారా డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్‌తో పాటు ఏఐ, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. 200 రోజుల వ్యాలిడిటీతో వచ్చే ఈ ప్లాన్‌లో రోజువారీ డేటాతో పాటు పలు అదనపు సదుపాయాలు లభిస్తాయి. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే రోజుకు 2.5+దీ హైస్పీడ్ డేటా పొందవచ్చు. 200 రోజులు కాబట్టి.. మొత్తం 500+దీ డేటా అందుబాటులో ఉంటుందన్నమాట. దీంతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 రామీాలు పొందవచ్చు. అర్హత కలిగిన వినియోగదారులకు అన్‌లిమిటెడ్ 5జీ డేటా ప్రయోజనం కూడా లభిస్తుంది. రోజువారీ హైస్పీడ్ డేటా లిమిట్ పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64 ఖఎజాంకు తగ్గుతుంది.

## 4 లక్షల నుంచి 2 లక్షలకు.. వెండి ధర ఎందుకు తగ్గుతోంది?




ఇంటర్నెట్ డెస్క్: బంగారం, వెండి ధరలు గత కొన్ని రోజులుగా విలువను కోల్పోతున్నాయి. ఇంధన ధరలు పెరుగుతుండడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, వడ్డీ రేట్ల పెంపు వంటివి ఈ రెండు లోహాలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వెండి గరిష్ఠాల నుంచి సగానికి పైగా పతనమై రూ.2 లక్షల దిగువకు చేరింది. వెండి ఈ ఏడాది జనవరిలో ఔన్సు 120 డాలర్లు పలికింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో దీని ధర అప్పట్లో రూ.4 లక్షలు దాటింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు వెండి 53 డాలర్లకు పడిపోయింది. దీంతో కిలో వెండి ధర రూ.1.9 లక్షలకు చేరింది. పశ్చిమాసియా సంక్షోభం, ముఖ్యంగా సౌదీ అరేబియాలో చోటుచేసుకుంటున్న ఇటీవలి పరిణామాల వల్ల చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ప్రస్తుతం 116 డాలర్లకు చేరుకుంది. దీంతో ద్రవ్యోల్బణ భయాలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం ముప్పు వల్ల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను దీర్ఘకాలం పాటు గరిష్ఠ స్థాయిలోనే ఉంచుతుందన్న అంచనాలు బలపడ్డాయి. దీనివల్ల అమెరికా డాలర్ బలపడి బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై ఒత్తిడి పడుతోంది. మరోవైపు బంగారంతో పోలిస్తే వెండిని పారిశ్రామిక అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే, ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న ఆందోళనలు వెండికి పారిశ్రామిక డిమాండ్ తగ్గింది. దీంతో వెండి ధర పతనం అవుతోంది.

## యూట్యూబ్ ప్రీమియంతో ఎయిర్‌టెల్, జియో ప్లాన్స్ ఇవే




ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ఎంపిక చేసిన ప్లాన్లపై యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందిస్తున్నాయి దీంతో యూట్యూబ్‌లో యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ పొందొచ్చు. యూట్యూబ్ ప్రీమియం కావాలంటే వేరేగా సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఈ ప్రత్యేకమైన వోచర్లను రీఛార్జ్ చేసుకుంటే.. యూట్యూబ్ ప్రీమియాన్ని ఉచితంగా పొందొచ్చు. రెండు కంపెనీలూ రూ.200 డేటా వోచర్‌పై ఈ ఆఫర్‌ను అందిస్తున్నాయి. 30+దీ హై స్పీడ్ డేటా, 28 రోజుల వ్యాలిడిటీతో వస్తున్నాయి. ఈ ఆఫర్‌ను పొందాలంటే కచ్చితంగా ప్రీపెయిడ్ రీఛార్జ్ కలిగి ఉండాలి. ఎయిర్‌టెల్‌లో రూ.200 డేటా వోచర్ ప్లాన్‌తో యూట్యూబ్ ప్రీమియంతో పాటు ప్రైమ్ వీడియో, జియో హాట్‌స్టార్, జీ5, సోనీలివ్ వంటి ఇతర 18కి పైగా ఓటీటీ ప్లాట్‌ఫాంల ఉచిత యాక్సెస్ లభిస్తుంది. జియో విషయానికొస్తే.. రూ.200 డేటా వోచర్‌తో యూట్యూబ్ ప్రీమియంతో పాటు జియో టీవీ మొబైల్ యాప్ ద్వారా ప్రైమ్ వీడియో, జియోహాట్‌స్టార్, సోనీలివ్, జీ5, సన్ఎన్ఎక్స్‌టీ, లయన్‌గేట్ ప్లే, డిస్కవరీం, ఈటీవీ విన్ వంటి ఓటీటీ ప్రయోజనాలు పొందొచ్చు. అదనంగా సినీపోలిస్ పై రూ.150 డిస్కౌంట్ అందిస్తోంది. రోజువారీ 1+దీ లేదా 1.5+దీ డేటా కలిగిన అర్హత గల ప్రీపెయిడ్ ప్లాన్‌లపై అన్‌లిమిటెడ్ 5+ డేటాను కూడా అందిస్తోంది.

# భారత స్పిన్నర్ల ధాటికి జింబాబ్వే విలవిల..

## మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ విజయం

- జింబాబ్వేతో వన్డే సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు
- రెండో వన్డేలో 121 పరుగుల భారీ తేడాతో విజయం
- హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ అద్భుత సెంచరీలు
- భారీ లక్ష్య ఛేదనలో తడబడిన జింబాబ్వే
- 4 వికెట్లతో చెలరేగిన వైష్ణవి శర్మ, 3 వికెట్లు తీసిన దీప్తి



జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనను కొనసాగించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (126), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (106బి) అద్భుత శతకాలతో చెలరేగడం, ఆ తర్వాత బౌలర్లు రాణించడంతో భారత్ 121 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–0 తేడాతో కైవసం చేసుకుంది. వడోదర వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ స్మృతి మంధాన (0), షఫాలీ వర్మ (8) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 19 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ప్రతీక రావల్ (61)తో కలిసి హర్మన్‌ప్రీత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఆ తర్వాత దీప్తి శర్మ జత కలవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మలు జింబాబ్వే బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి శతకాలతో కదం తొక్కారు. దీంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 328 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. 329 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేకు మంచి ఆరంభమే లభించింది. 20 ఓవర్లు ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి 104 పరుగులు చేసి పోరాడే సంకేతాలు ఇచ్చింది. ముపచిక్వా (49), తిరిపానో (46) రాణించారు. అయితే, ఆ తర్వాత భారత స్పిన్నర్లు విజృంభించారు. స్పిన్ త్రయం వైష్ణవి శర్మ, దీప్తి శర్మ, శ్రీ చరణి ధాటికి జింబాబ్వే బ్యాటర్లు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయారు. వైష్ణవి శర్మ 4 వికెట్లతో చెలరేగగా, బ్యాటింగ్‌లో సెంచరీతో మెరిసిన దీప్తి శర్మ బౌలింగ్‌లోనూ 3 వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. దీంతో జింబాబ్వే జట్టు 48.5 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది.

## స్పోర్ట్స్

### ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో పీవీ సింధు ఓటమి..

టైటిల్ గెలుచుకున్న వరల్డ్ నెంబర్ వన్ అన్ సె యంగ్



ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో భారత క్రీడాకారిణి పీవీ సింధు ఓటమి పాలైంది. దక్షిణ కొరియాకు చెందిన క్రీడాకారిణి అన్ సె యంగ్ చేతిలో ఓడిపోయింది. దీంతో ఫ్రెంచ్ ఓపెన్ ఉమన్స్ సింగిల్ టైటిల్‌ను అన్ సె యంగ్ దక్కించుకుంది. ప్యారిస్‌లోని అరెనా గ్రాండ్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్‌లో సింధు.. వరల్డ్ నెంబర్ వన్ ర్యాంక్ ప్లేయర్ అన్ సె యంగ్ చేతిలో ఓటమి పాలైంది. మూడు గేమ్‌లుగా గంటకుపైగా ఈ గేమ్ సాగింది. మొదటి గేమ్‌లో 16–21తో సింధు ఆధిక్యం ప్రదర్శించింది. ఒక దశలో సింధు ఆటతీరుకు యంగ్ ఆందోళనకు గురైంది. అయితే, ఆ తర్వాత యంగ్ తన పోరాట పటిమ ప్రదర్శించింది. సింధుకు ధీటుగా దూసుకెళ్లింది. ఫలితంగా తర్వాత సాగిన రెండు గేమ్‌లలో సింధు ఇదే ఆట తీరు చూపలేకపోయింది. దీంతో తర్వాతి రెండు గేమ్‌లను 21–11, 21–12తో సింధు కోల్పోయింది. దీంతో సింధు.. టైటిల్ కోసం జరిగిన తుదిపోరులో ఓటమి పాలైంది. అన్ సె యంగ్.. ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచింది. ఈ విజయంతో అన్ సె యంగ్ వరుసగా నాలుగోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ గెలుచుకుంది. ఇంతకుముందు సింధు–యంగ్ మధ్య 11 మ్యాచులు జరగగా.. 11సార్లు సింధు ఓటమిపాలైంది.

### జెన్-జీకి ఎమ్మెస్ ధోని సూచన.. అలాంటి అలవాట్లతో ఆరోగ్యం పాడవుతుందంటూ ఆందోళన

జెన్–జీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిపై భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్ ధోని ఆందోళన వ్యక్తం చేశారు. వీటివల్ల దీర్ఘకాలికంగా వారి ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉందన్నారు. తాజాగా ఒక కార్యక్రమంలో ప్రముఖ రచయిత జావేద్ అక్తర్‌తో కలిసి ధోని పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెన్–జీకి కీలక సూచన చేశారు. జెన్–జీ, జెన్–ఆల్ఫా పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. వారి ఆహారపు అలవాట్లు ఆందోళనకరంగా ఉన్నాయని, మార్చుకోవాలని సూచించారు. అలాగే, శారీరక శ్రమ, మంచి ఆహారంపై దృష్టి సారించాలన్నారు. అయితే, ఇప్పటి తరంలో కొందరు గతంకంటే మెరుగైన సామాజిక, నైతిక విలువలు పాటిస్తున్నారని, ఇది హర్షణీయం అన్నారు. అలాగే, పెద్దలు కూడా ఎప్పుడూ తామే సరైన వాళ్లం అనుకోకుండా, కొత్త తరం నుంచి కూడా నేర్చుకోవడానికి ప్రయత్నించాలని సలహా ఇచ్చారు. భారతీయులు ఎక్కువగా కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారం తీసుకుంటారనే విషయంపై కూడా ధోని మాట్లాడారు. భారతీయుల జీవనశైలి, శారీరక శ్రమ కారణంగా కార్బోహైడ్రేట్లు ఎక్కువగా తీసుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం మారిన రోజువారీ జీవనశైలి, ఎక్కువగా యాక్టివ్‌గా లేకపోవడం, ఒకేరకమైన ఆహారం తీసుకోవడం వంటివి ఇప్పుడు చాలా మందికి సరిపోకపోవచ్చు అన్నారు.

# కుకునూరు తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీటీసి 1 అభ్యర్థిగా పిచ్చుక రాజు

ఎవరి నామస్మరణతో సమస్యలు పారిపోతాయో, ఎవరి పేరు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందో, ఆపదలో శత్రువు సైతం నీ వెంటే నడుస్తానని ఎవరిని నమ్ముతాడో, కులమతాలకతీతంగా ఎవరితో కలిసి ముందుకు సాగుతారో – అలాంటి గొప్ప వ్యక్తి, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడు శ్రీ పిచ్చుక రాజు. సేవే లక్ష్యంగా, ప్రేమే మార్గంగా భావించే ఆయన, కుక్కునూరు మండలంలో 108 లేని సమయంలో గర్భిణీ స్త్రీలకోసం ఉచిత ఆటో సేవలను ఏర్పాటు పేసెంట్ ను భద్రాచలం రిఫర్ చేస్తే సొంత డబ్బులతో డీజిల్ కోటించి చేసి ఎవరికీ సాధ్యంకాని సాహసం చేశారు. బిజెపి, జనసేన పార్టీల బలపరిచిన కుక్కునూరు 1 ఎంపీటీసి అభ్యర్థిగా టిడిపి తరపున ఆయన బరిలో నిలుస్తున్నారు. ఎంపీటీసి పరిధిలోని గ్రామస్తులందరూ, ఓటర్లందరూ రాజకీయాలను పక్కనపెట్టి, మంచి వ్యక్తిత్వం, విశాల హృదయం కలిగిన ఆయనను ఆశీర్వదించాలి. ఎవరి ఇంట్లో ఏ శుభకార్యమైనా, కష్టనష్టాలొచ్చినా "నేనున్నాను" అంటూ ముందుండే నాయకుడు మన రాజన్న. మండల పార్టీ నాయకులను సమన్వయం చేస్తూ అందరినీ ఒక తాటిపైకి తెస్తున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యావ్యవస్థలో అడుగుపెట్టి, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యనందిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీ ముఖ్య నాయకుల పుట్టినరోజులను ముందుండి మరీ జరుపుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పాలు, పండ్లు పంపిణీ చేస్తూ, ఎవరికీ ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు.

కుక్కునూరు 1 ఎంపీటీసి స్థానం జనరల్ అయిన తెలుగు దేశం పార్టీ గురించి వెనుకాముందు ఆలోచించకుండా ఆయన తన పేరును ముందుగానే ప్రకటించడం ఆయన ప్రజాసేవకు నిదర్శనమని అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనప్పటికీ, తాను చేసిన సేవలతో అవలీలగా విజయం సాధించగలనన్న ధీమా ఆయనది. కావున ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ఆయన చేసిన



సేవలను గుర్తుంచుకుని, ఆయన ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, మా అన్న పిచ్చుక రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాము.

# దేశాన్ని కాపాడుతున్నది యువతనే!

స్టాక్ మార్కెట్‌లో రక్త కన్నీరు ఆగడం లేదు. లక్షల కోట్ల సంపద ఆవిరి అవుతున్నది. గడిచిన రెండున్నరేండ్ల నుంచి మార్కెట్ తిరోగమన దిశలో పయనిస్తున్నది. దేశంలో అప్రజాస్వామిక విధానాల పట్ల జెన్-జీ యువత ఉద్యమిస్తున్నది. నియంతృత్వం మీద పోరాటం చేసే శక్తులు ఇంకా ఉన్నాయని నిరూపించింది. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదు చివరకు మన ఆర్థిక వ్యవస్థను బతికిస్తున్నది కూడా యువతనే. 'విదేశాల్లో అంట్లు తోమి బతుకుతున్నారు' అని యువతను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చులకన చేసి మాట్లాడినా, ప్రశ్నిస్తున్న యువతను 'దిమాగీ నక్సల్స్' అని ప్రధాని నరేంద్ర మోదీ చిన్నచూపు చూస్తున్నా దేశాన్ని ఆర్థికంగా కుంగిపోకుండా నిలబెడుతున్నది యువతనే. ప్రపంచంలో ముడి చమురు ధర 114.22 డాలర్లకు, డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.94.93 చేరుకున్నది. పులి మీద పుట్రలా ఈ రెండు దెబ్బలు సరిపోవు అని విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రెండేండ్లలోనే రూ.5.5 లక్షల కోట్ల నిధులు మన మార్కెట్ నుంచి తరలించుకు వెళ్లారు. ఈ మూడు దెబ్బలతో మన స్టాక్ మార్కెట్ మాత్రమే కాదు, మొత్తం ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి నెలకొన్నది. ఈ స్థితి నుంచి దేశాన్ని ఆర్థికంగా రక్షిస్తున్నది యువతనే.

ప్రపంచంలో అనేక దేశాల్లో ఉద్యోగాలు చేస్తూ తమ సంపాదనను ఇండియాకు పంపిస్తున్న యువత వల్ల విదేశీ మారకద్రవ్యం నిలువలు అడుగంటకుండా గౌరవ ప్రదంగా నిలిచాయి. కరోనా తర్వాత మన దేశంలోని యువత ఉద్యోగ భద్రత లేకపోవడం, భవిష్యత్తు కోసం పొదుపు అనే ఆలోచన చేయడం మొదలు పెట్టారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్) ద్వారా నెలనెలా పెద్ద మొత్తంలో యువత ఇన్వెస్ట్ చేస్తున్నారు.



విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు ఎంత వేగంగా నిధులు తీసుకువెళ్తున్నారో అంతే వేగంగా యువత సిప్ ద్వారా ఆ లోటును భర్తీ చేస్తున్నది. దేశవిదేశాల్లోని యువత ఇప్పుడు ఆదుకోకపోయి ఉంటే దేశం మరింతగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఉండేది. ఇలాంటి యువతకు పాలకులు 'దిమాగీ నక్సల్స్' అని పేరు పెట్టినా, అంట్లు తోమడానికి విదేశాలకు వెళ్తారు అని తిట్టినా దేశాన్ని ఇప్పుడు ఆర్థికంగా ఆదుకుంటున్నది వాళ్లే. క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లు ఏటా 137 బిలియన్ డాలర్లు, అంటే మన రూపాయల్లో రూ.11.5 లక్షల కోట్లు.

విదేశాల్లో పని చేసే భారతీయులు ఏటా పంపే నిధులు 135.46 బిలియన్ డాలర్లు అంటే రూ.11.4 లక్షల కోట్లు. క్రూడ్ ఆయిల్ బిల్లుకు మనం చెల్లించే నిధులు, విదేశాల నుంచి మన మనవాళ్లు పంపే నిధులు దాదాపు సమానంగా ఉన్నాయి. విదేశీ మారకద్రవ్యం విషయంలో విదేశాల్లో పని చేసే మన వాళ్లు దేశానికి ఈ విధంగా అండగా నిలిచారు.

ఇక సిప్‌ల ద్వారా మన యువత 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.3.5 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అదే సమయంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు రూ.1.81 లక్షల కోట్లు దేశం నుంచి తరలించుకుపోయారు. నిరుడు విదేశీ పెట్టుబడిదారులు తరలించిన దాని కన్నా మన వాళ్లు సిప్ ద్వారా ఇన్వెస్ట్ చేసింది దాదాపు రెట్టింపు. అయితే ఇది ఇప్పుడు చాలా వేగంగా రివర్స్ అవుతున్నది. ఈ సెప్టెంబర్‌లో సిప్‌ల ద్వారా రూ.32,490 కోట్ల పెట్టుబడులు వస్తే అదే నెలలో విదేశీ పెట్టుబడి దారులు రూ.44,013 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ అంతరం చాలా వేగంగా పెరిగే అవకాశం ఉన్నది. సిప్‌ల ద్వారా ఇన్వెస్ట్ చేస్తున్నది ఎక్కువగా యువతనే. సిప్‌లపై రెండున్నరేండ్ల నుంచి ఎలాంటి లాభం లేదు. పైగా దాదాపు 25 శాతం వరకు నష్టం వచ్చింది. మార్కెట్లో పరిస్థితి ఇలానే ఉంటే క్రమంగా సిప్‌ల మీద ఆసక్తి తగ్గుతుంది.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు గత తొమ్మిదేండ్లలో మన దేశంలో ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేశారో, కేవలం రెండేండ్లలో అంత మొత్తం వెనక్కి తీసుకున్నారు. 2015 అక్టోబర్ నుంచి 2024 అక్టోబర్ నాటికి మన మార్కెట్‌లో 63.5 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు వచ్చాయి. 2024 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ నాటికి 63.6 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఈ నెల ముగింపునకు ఇంకా వారం రోజుల గడువు ఉన్నది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిధుల తరలింపు ఆగడం లేదు. ఇక్కడ కాకపోతే ఇంకెక్కడ పెట్టుబడి పెడతారు అని స్టాక్ మార్కెట్ నిపుణులు ఏడాది క్రితం ఆత్మవిశ్వాసంతో ప్రకటించేవారు. నిధుల తరలింపు ప్రవాహం ఆగకపోవడంతో ఇక్కడ కాక పోతే ఇంకెక్కడ ఇన్వెస్ట్ చేస్తారు అనేవారి మాటల్లో ఇప్పుడు ఆ ఆత్మవిశ్వాసం కనిపించడం లేదు. మన రూపాయల్లో అంటే 2026 అక్టోబర్ నాటికి రూ.5.5 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఏఐ సెమీ కండక్టర్ రంగాల్లోకి నిధులు తరలి వెళ్తున్నాయని మొదట నిపుణులు అంచనా వేశారు. ఆ దేశాల్లో ఏఐ బుడగ పేలిపోయినప్పటికీ మన దేశం నుంచి నిధుల ప్రవాహం తరలివెళ్లడం ఆగలేదు. అక్కడ ఏఐ ప్రతికూల పరిస్థితుల్లో మన దేశానికి పెట్టుబడులు తరలి రావాలి. కానీ రావడం కాదు. కనీసం మన దేశం నుంచి నిధులు తరలివెళ్లడం కూడా ఆగలేదు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మన దేశం నుంచి నిధులు తరలించుకువెళ్లడం గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విచిత్రమైన వాదన చేశారు. మన దేశ మార్కెట్ నుంచి సులభంగా నిధులు తరలించుకు వెళ్లే అవకాశం ఉన్నది కాబట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు నిధులు తలరిస్తున్నారట. దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయి అంటే 'సంపద ఉన్నది కాబట్టి దొంగతనాలు జరుగుతున్నాయి' అని సమర్థించుకున్నట్టుగా ఉన్నది. దేశంలోకి విదేశీ నిధులు రావడం అంటే దేశంలో ఉపాధి అవకాశాలు పెరుగడం. నిధులు తరలివెళ్తున్నాయి అంటే ఉపాధి అవకాశాలకు గండి పడుతున్నదని అనే అర్థం. ఈ విషయం పాలకులు గ్రహించాలి. స్టాక్ మార్కెట్‌లో రక్తపాతాన్ని అడ్డుకోవడానికి, నిధుల తరలింపునకు సరైన కారణాలను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోకపోతే, సమస్య పరిష్కారానికి పూనుకోక పోతే, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో పడుతుంది.

## 4 లక్షల నుంచి 2 లక్షలకు..
## వెండి ధర ఎందుకు తగ్గుతోంది?

ఇంటర్నెట్ డెస్క్: బంగారం, వెండి ధరలు గత కొన్ని రోజులుగా విలువను కోల్పోతున్నాయి. ఇంధన ధరలు పెరుగుతుండడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, వడ్డీ రేట్ల పెంపు వంటివి ఈ రెండు లోహాలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వెండి గరిష్ఠాల నుంచి సగానికి పైగా పతనమై రూ.2 లక్షల దిగువకు చేరింది. వెండి ఈ ఏడాది జనవరిలో ఔన్సు 120 డాలర్లు పలికింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో దీని ధర అప్పట్లో రూ.4 లక్షలు దాటింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు వెండి 53 డాలర్లకు పడిపోయింది. దీంతో కిలో వెండి ధర రూ.1.9 లక్షలకు చేరింది. పశ్చిమాసియా సంక్షోభం, ముఖ్యంగా సౌదీ అరేబియాలో చోటుచేసుకుంటున్న ఇటీవలి పరిణామాల వల్ల చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ప్రస్తుతం 116 డాలర్లకు చేరుకుంది. దీంతో ద్రవ్యోల్బణ భయాలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం ముప్పు వల్ల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను దీర్ఘకాలం పాటు గరిష్ఠ స్థాయిలోనే ఉంచుతుందన్న అంచనాలు బలపడ్డాయి. దీనివల్ల అమెరికా డాలర్ బలపడి బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై ఒత్తిడి పడుతోంది. మరోవైపు బంగారంతో పోలిస్తే వెండిని పారిశ్రామిక అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే, ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న ఆందోళనలు వెండికి పారిశ్రామిక డిమాండ్ తగ్గింది. దీంతో వెండి ధర పతనం అవుతోంది.




## సంపాదకీయం

# జలసంరక్షణే శ్రీరామరక్ష

నీటిబొట్టును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఎడారే.. ప్రజల బాధ్యతతో పాటు ప్రభుత్వాల చిత్తశుద్ధి అవసరం! ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు లు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఇందులో ప్రధానంగా భారత్ లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలను వణికిస్తున్న అతిపెద్ద సమస్య 'ఎల్‌నినో'. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిస్థితి.. మన దేశంలో రుతుపవనాల గమనాన్ని దెబ్బతీసి, తీవ్ర కరవు పరిస్థితులకు, అకాల వర్షాలకు కారణమవుతోంది. దీనివల్ల తాగునీటి ఎద్దడి, సాగునీటి కొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా.. ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజలు సంయుక్తంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ఆకాశం నుంచి కురిసిన వర్షపు నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది.. మరోవైపు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువులు నేడు కబ్జాలకు గురవుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. అయినా మన నీటి వినియోగపు అలవాట్లలో ఆశించిన మార్పు రావడం లేదు. ఈ పరిస్థితి ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు.. మన నిర్లక్ష్యానికి కూడా అద్దం పడుతోంది. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే, నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి. తగ్గుతున్న జలవనరులు.. పెరుగుతున్న ముప్పు జలం లేనిదే జీవం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, పర్యావరణం.. ఇలా ప్రతి రంగానికీ నీరే ఆధారం. కానీ పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భజలాల అధిక వినియోగం, చెరువులు కుంటల ఆక్రమణలు, వర్షపు నీటి సంరక్షణలో నిర్లక్ష్యం జలవనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. పట్టణాల్లో కాంక్రీటు నిర్మాణాలు విస్తరించడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో సంప్రదాయ జలవనరుల నిర్వహణ బలహీనపడుతున్న ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. వర్షాలు పడినప్పుడు నీటిని నిల్వ చేసుకోలేక పోవడం, ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడటం మన జల నిర్వహణలోని లోపాలను స్పష్టం చేస్తున్నాయి. భూమిలోకి చేరుతున్న నీటికంటే బోర్లద్వారా తోడుతున్న నీరు ఎక్కువైతే భూగర్భజలాల మట్టం తగ్గిపోవడం తప్పదు. దీని ప్రభావం తాగునీటి సరఫరాపైనే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా పడుతుంది. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి. నీటి సమస్యను ప్రభుత్వం మాత్రమే పరిష్కరించలేదని, ప్రజలు మాత్రమే పరిష్కరించలేరని గుర్తించాలి. ఇరువురి భాగస్వామ్యం తప్పనిసరి. వర్షాకాలంలో ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని సేకరించి భూమిలోకి ఇంకేలా చేయడానికి ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. నీటి సంరక్షణ అంటే నీటిని తక్కువగా వినియోగించడం మాత్రమే కాదు.. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా ఉపయోగించడం కూడా. ప్రభుత్వాల బాధ్యత మరింత కీలకం. జలసంరక్షణలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా ఫలితాలు కనిపించే చర్యలు చేపట్టాలి. ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర సహజ జలవనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించి, నీరు చేరే మార్గాలను పునరుద్ధరించాలి. అవసరమైన చోట పూడికతీత చేపట్టి, చెరువుల నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు సహజంగా ప్రవహించే మార్గాలు మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో ఈ వ్యవస్థల నిర్వహణను పర్యవేక్షించాలి. ఇంకుడు గుంతలు నిర్మించడం వరకే కాకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాలి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలోని నీటి లభ్యత, వినియోగం, వృథా, భూగర్భజలాల పరిస్థితిని అంచనా వేసి స్థానిక జల ప్రణాళికలు రూపొందించాలి. తాగునీటి పైపుల లీకేజీలను త్వరగా సరిచేయాలి. నీటి సరఫరాలో జరిగే నష్టాలను తగ్గించాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని మెరుగుపరచడం అత్యవసరం. రైతులకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై అవగాహన కల్పించాలి. నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా శాస్త్రీయ సలహాలు అందించాలి. అవసరానికి మించి నీటిని పెట్టకుండా పంట అవసరాన్ని బట్టి సాగునీటిని అందించే పద్ధతులను ప్రోత్సహించాలి. చెరువులు, కుంటలు, చిన్న నీటి నిల్వ కేంద్రాలను పునరుద్ధరించి వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలి. రైతులకు సాంకేతిక సహాయం, శిక్షణ, సూక్ష్మ సేద్య పరికరాలకు తగిన ప్రోత్సాహకాలు అందించాలి. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ మురుగునీటిని శుద్ధి చేసి, తాగునీరు అవసరం లేని పారిశ్రామిక, ఇతర పనులకు ఉపయోగించే వ్యవస్థలను పట్టణాల్లో బలోపేతం చేయాలి. జలసంరక్షణకు జవాబుదారీతనం అవసరం ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడం, నిధులు కేటాయించడం మాత్రమే సరిపోదు. వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలి. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను పర్యవేక్షణలో భాగస్వాములను చేయాలి. ఈ రోజు మనం కాపాడే ప్రతి నీటి బొట్టు రేపటి తరాల జీవనానికి భరోసా కావాలి. నీటి కోసం భవిష్యత్తులో యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే, ఈ రోజే జలసంరక్షణకు నడుం బిగించాలి. ప్రభుత్వాలు బాధ్యతతో ముందడుగు వేయాలి.. ప్రజలు భాగస్వాములు కావాలి.. జలసంరక్షణ ప్రతి ఇంటి సంకల్పంగా, ప్రతి గ్రామం లక్ష్యంగా, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ కర్తవ్యంగా మారాలి. నీటిని కాపాడుకుందాం.. భవిష్యత్తును నిలబెట్టుకుందాం!



# సాయిదుర్గ తేజ్ కొత్త సినిమాలో 'కాంతార' బ్యూటీ..

## అటవీ నేపథ్యంలో భారీ యాక్షన్ డ్రామా!

మెగా సుప్రీం హీరో సాయిదుర్గా తేజ్ వరుసగా విభిన్న కథాంశాలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు వైవిధ్యమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు సమాచారం. దర్శకుడు తేజ కాకుమాను తెరకెక్కించనున్న ఈ సినిమాను నిర్మాత అనిల్ సుంకర నిర్మించనున్నారు. అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సాయిదుర్గా తేజ్, తేజ కాకుమాను కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా కథాంశంపై ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో అడవి నేపథ్యంలో సాగే సన్నివేశాలు, భారీ యాక్షన్ ఎపిసోడ్లు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని సమాచారం. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్‌కు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, ఈ నెలాఖరులో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించే యోచనలో చిత్రబృందం ఉన్నట్లు సమాచారం. అయితే షూటింగ్ ప్రారంభ తేదీ, కథాంశానికి సంబంధించిన పూర్తి వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో సాయిదుర్గా తేజ్‌కు జోడీగా కన్నడ నటి సప్తమి గౌడ నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఈ సినిమాలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే చిత్రబృందం నుంచి పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. సప్తమి గౌడ గతంలో నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అలాగే హిందీ చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'లోనూ నటించారు. కన్నడ చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు సాయిదుర్గా తేజ్ సరసన అవకాశం వస్తే, అది ఆమె కెరీర్‌కు మరో ముఖ్యమైన ప్రాజెక్ట్‌గా నిలిచే అవకాశం ఉంది. మరోవైపు సాయిదుర్గా తేజ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటిగట్టు'పై కూడా అంచనాలు ఉన్నాయి. రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# నవంబర్ 1న ఆర్‌సీ17 పూజా కార్యక్రమాలు



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ మరియు క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్ట్ ఆర్‌సీ 17 ఇండస్ట్రీలో సంచలనాత్మక విజయాలను నమోదు చేసిన 'రంగస్థలం' చిత్రం తర్వాత ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందా అని మెగా అభిమానులు మరియు సినీ ప్రియులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న తరుణంలో, ఎట్టకేలకు మేకర్స్ నుంచి మోస్ట్ ఎవైటెడ్ అఫీషియల్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మొదటగా దసరా పండుగ రోజునే అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో లాంచ్ చేయాలని చిత్ర యూనిట్ భావించింది. అయితే ఆ సమయంలో ముహూర్తం సరిపడకపోవడం మరియు కొన్ని సాంప్రదాయ కారణాలరీత్యా ఈ ఓపెనింగ్ కార్యక్రమాన్ని కొద్దిరోజులు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత అక్టోబర్ చివరి వారంలో ఈ సినిమా లాంఛింగ్ ఉంటుందని మైత్రీ మూవీ మేకర్స్ సహ నిర్మాత వై.రవిశంకర్ గతంలో హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సినిమా పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీని అధికారికంగా రివీల్ చేశారు. వచ్చే నెల నవంబర్ 1వ తేదీన ఎంతో గ్రాండ్‌గా ఆర్‌సీ 17 పూజా కార్యక్రమాలను నిర్వహించి ఈ చిత్రాన్ని అధికారికంగా లాంచ్ చేయబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కేవలం పూజతో సరిపెట్టకుండా, లాంఛింగ్ పూర్తయిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రెగ్యులర్ షూటింగ్ పనులను కూడా శరవేగంగా ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. సుకుమార్ మార్క్ మేకింగ్, రామ్‌చరణ్ గ్లోబల్ ఇమేజ్ తోడవుతుండటంతో ఈ సినిమా ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు కావడంతో మెగా అభిమానులు ప్రస్తుతం ఫుల్ ఖుష్ అవుతున్నారు మరియు సోషల్ మీడియాలో ఈ అప్‌డేట్‌ను ట్రెండ్ చేస్తున్నారు.

# సూర్య సినిమా కోసం 'కల్ట్' టైటిల్ అడిగారు.. కానీ నేను ఇవ్వలేదు విశ్వక్ సేన్



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తాజాగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ కల్ట్. ఈ సినిమా టైటిల్‌కు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త టాలీవుడ్ వర్గాల్లో తెగ చక్కర్లు కొడుతోంది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించబోయే ఒక భారీ సినిమా కోసం చిత్ర యూనిట్ సభ్యులు ముందుగా ఈ 'కల్ట్' టైటిల్‌ను తమకు ఇవ్వాలని అడిగినట్లు విశ్వక్ సేన్ స్వయంగా వెల్లడించారు. తమ సినిమా కథకు మరియు నేపథ్యానికి ఈ టైటిల్ అత్యంత సరిగ్గా సరిపోతుందని వారు భావించినట్లు ఆయన తెలిపారు. అయితే, ఆ టైటిల్ తన సినిమాలోని పాత్రకు, కథాంశానికి మరింత పర్ఫెక్ట్‌గా సూట్ అవుతుందని గట్టిగా నమ్మడంతో, సూర్య టీమ్ అడిగినప్పటికీ తాను ఆ టైటిల్‌ను ఇవ్వడానికి సున్నితంగా నిరాకరించినట్లు విశ్వక్ సేన్ స్పష్టం చేశారు. అయితే, అది సూర్య నటించబోయే ఏ సినిమాకు సంబంధించిన టైటిల్ అనే దానిపై మాత్రం ఆయన ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ ఇంట్రెస్టింగ్ మేటర్ టాలీవుడ్ మరియు కోలీవుడ్ సినీ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారగా, దీనికి సంబంధించిన చర్చలు సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్నాయి.

# రాముడు, సీత ప్రేమకు సంగీత రూపం..

## 'రామాయణ' నుంచి 'రంగులు రంగులే' పాట విడుదల!



భారతీయ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం నుంచి విడుదలవుతున్న ప్రతి ప్రచార చిత్రం, పాట ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మూడో పాటగా 'రంగులు రంగులే' విడుదలైంది. శ్రీరాముడు, సీతాదేవి మధ్య ఉన్న ప్రేమానుబంధాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది. మధురమైన సంగీతం, హృద్యమైన సాహిత్యం, అందమైన దృశ్యాలతో పాటను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆయన తనదైన శైలిలో మధురమైన స్వరాలను, ఆకట్టుకునే సంగీత వాయిద్యాలను మేళవించి పాటను రూపొందించారు. గేయ రచయిత రాకేందు మౌళి అందించిన సాహిత్యం రాముడు, సీతల మధ్య ఉన్న అనుబంధాన్ని, వారి భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఉంది. రాఘవ్ కౌశిక్, వైశాలి సామంత్ తమ స్వరాలతో పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. 'రంగులు రంగులే' పాటలో రాముడు, సీతల జీవిత ప్రయాణంలోని కీలక ఘట్టాలను చూపించారు. స్వయంవరంలో తొలిసారి కలుసుకోవడం, ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటవడం, అయోధ్యలో కలిసి గడిపిన మధుర క్షణాలు, అరణ్యవాసానికి బయలుదేరడం వంటి సన్నివేశాలు పాటలో కనిపిస్తాయి. ఈ దృశ్యాల ద్వారా వారి ప్రేమలోని ఆప్యాయత, పరస్పర అనుబంధం, జీవితంలో ఎదురైన కీలక మలుపులను చూపించే ప్రయత్నం చేశారు. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి నటిస్తున్నారు. వీరిద్దరూ తెరపై కనిపించే తీరు, పాత్రలకు అనుగుణంగా వారి హావభావాలు ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భారీ స్థాయిలో రూపొందుతున్న 'రామాయణ'ను రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మొదటి భాగాన్ని నవంబరు 5న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. తాజాగా విడుదలైన 'రంగులు రంగులే' పాట రాముడు, సీతల ప్రేమకథను సంగీత రూపంలో ఆవిష్కరించడంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.